ప్రజా విశ్వంభర V3 NEWS

ఆదివారం 07-06-2026

www.vishvambhara.com



## బ్యాండ్ కళాకారుల సమస్యలు పరిష్కరించాలి



విశ్వంభర, బాగ్ లింగంపల్లి: ప్యాడ్ బ్యాండ్ వాహనాలపై పోలీసులు విధిస్తున్న ఆంక్షలు వెంటనే ఎత్తివేయాలని చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ చైర్మన్ ఎం.వి. రమణ, వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి రాజ్ నాగరాజ్ అన్నారు. సీజ్ చేసిన వాహనాలను విడుదల చేసి కళాకారులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాదు బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 16న సుందరయ్య కళానిలయంలో జరగనున్న సదస్సు విజయవంతం చేయాలని గోడపత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ. హనుమంతు, ఆర్. శేఖర్, వి. శ్రీనివాసు, ప్రవీణ్, అనిల్, రాజు, జి. శ్రీనివాస్, నరసింహ పాల్గొన్నారు.

## వానాకాలం పంటల సాగుపై రైతులకు అవగాహన

**వ్యవసాయ అధికారి పూజ**



విశ్వంభర, హుస్నాబాద్: హుస్నాబాద్ మండలంలోని మహమ్మదాపూర్, జిల్లెల్లగడ్డ, పొట్లపల్లి, మాలపల్లి, బంజరుపల్లి గ్రామాల్లో ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రత్యేక గ్రామసభల్లో రైతులకు వానాకాలం పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో నేలలో తగిన తేమ శాతం ఉన్నప్పుడే రైతులు విత్తనాలు విత్తుకోవాలని సూచించారు. వానాకాలానికి అనువైన విత్తనాల ఎంపిక, విత్తనాల కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమగ్ర ఎరువుల యాజమాన్యం, ఆరుతడి పంటల సాగు విధానాలపై వివరించారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న సన్న రకం వరి విత్తనాలను ఎంచుకోవాలని సూచించిన ఆమె, పంట అవశేషాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్చవద్దని హెచ్చరించారు. అవశేషాలను భూమిలోనే కలియదున్నడం వల్ల నేలలో కర్బన శాతం పెరిగి భూసారం మెరుగుపడుతుందని తెలిపారు. అదేవిధంగా మండలంలో ప్రస్తుతం జనుము, జీలుగ విత్తనాలు 50 శాతం సబ్సిడీపై రైతులకు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు స్వామి, విజయ్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

## పోరాటాలతోనే విముక్తి : సదానందం



విశ్వంభర, బాగ్ లింగంపల్లి: పిడిత ప్రజల విముక్తి పోరాటాలతోనే సాధ్యమని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం పేర్కొన్నారు. సిపిఐ(యం యల్) జనశక్తి రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ కృష్ణారెడ్డి (శంకరన్న) 34వ వర్ధంతి సందర్భంగా హైదరాబాదు బాగ్ లింగంపల్లిలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. గోదావరి లోయ ప్రాంతాల్లో ప్రజా పోరాటాలకు దిశానిర్దేశం చేసిన నాయకుడిగా ఆయనను స్మరించారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అరుణోదయ కళాకారులు విప్లవ గీతాలు పాడి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షుడు మల్సూర్, ప్రధాన కార్యదర్శి పోతుల రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రాకేష్, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లూరి విజయ్, గౌతమ్, అరుంధతి, అశ్విని, మౌనిక పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ప్రత్యేక అధికారి సంతోష్ కుమార్




విశ్వంభర, మహేశ్వరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహేశ్వరం మండలం హబిబుల్లగూడ గ్రామపంచాయతిలో ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సభ ప్రత్యేక అధికారి సంతోష్ కుమార్ హాజరై మాట్లాడుతూ, వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు జల సంరక్షణ మన సంరక్షణ ప్లాటిషన్ వన మహోత్సవం, ఆహా ప్రతి ఒక్కరు ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, ప్రతి పంటకు పంట కుంటలు తీసుకోవడం ప్రతి ఊరికి ఊట కుంటలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గ్రామాన్ని ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటే గ్రామంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని రోగాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పచ్ కటిక జగదీష్, ఉపసర్పంచ్ రాజేందర్, వార్డు సభ్యులు,పంచాయతీ సెక్రెటరీ జంగయ్య,మహిళా సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వివిధ సంఘాల నేతలు ఆర్ఎస్ఎఫ్ లో చేరిక

**ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం.ఓబులేసు యాదవ్**




విశ్వంభర, అనంతపురం: అక్షరాలపై లక్షల వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలు విద్య హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ ప్రైవేట్ కార్పొరేట్ కాసులకు విద్యాశాఖ అధికారులు అమ్ముడుపోయరని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం.ఓబులేసు యాదవ్ మండిపడ్డారు. అనంతపురం నగరంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో సమావేశం నిర్వహించారు. ఆర్ఎస్ఎఫ్ ఉద్యమాలకు ఆకర్షితులైన వివిధ సంఘాల నేతలు ఆర్ఎస్ఎఫ్ లో రాష్ట్ర అధ్యక్షులు సమక్షంలో చిరంజీవి, నందకిషోర్, గురు సాయి తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.వంశీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం.ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ విద్యను వ్యాపారం చేసిన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అనుమతి లేకుండా అక్రమ అడ్మిషన్ చేస్తున్న యాజమాన్యాలకి అమ్ముడుపోయిన విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కిన కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాల అమ్మకానికి పెట్టిన ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్న కార్పొరేట్ యాజమాన్యం విద్యా సంవత్సరం ప్రారంభం కాకమునపే అడ్మిషన్స్ ఫుల్ అయ్యాయని చెప్పడం విడురం అన్నారు. ఫీజు నియంత్రణ చేయడంలో విద్యాశాఖ అధికారులు విఫలం అయిందన్నారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు పెంచాలంటే డిస్టిక్ ఫీ రెగ్యులేషన్ కమిటీ ( డి ఎఫ్ అర్ సి ) అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జీవో నెంబర్ 42 ఒక పక్కన చెబుతూ ఉన్న ఆ నిబంధనలో విరుద్ధంగా ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్నారని తెలిపారు. యాజమాన్యం 1-1-1994 జీవో నెంబర్ 1 ప్రకారం పాఠశాల యాజమాన్యం ఐదు శాతం లాభాలు మాత్రమే ఆశించి 50% ఉపాధ్యాయులకు వేతనాలుగా చెల్లించాలని జీవో చెబుతున్న జీవో నిబంధనలను తుంగలోకి తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అడ్మిషన్ కోసం డొనేషన్లు 3500 నుంచి 6000 వరకు వసూలు చేస్తున్నారన్నారు ఎల్కేజీ విద్యార్థికి 31,000 ఫీజు విద్యార్థి తల్లిదండ్రుల రక్తాన్ని ఫీజుల రూపంలో జలగల్ల పిలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు బాత్రూంలను తలపించే తరగతి గదులు ఉన్న పర్మిషన్ల అర్హత లేని ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందడం సాధ్యమా అని ప్రశ్నించారు ఫీజు స్ట్రక్చర్ ను నోటీసు బోర్డులో డిస్ప్లే చేయాలని డిమాండ్ చేశారు యూనిఫామ్స్, బుక్స్, ఇతర మెటీరియల్స్ విద్యాసంస్థలోనే అమ్మకానికి పెట్టిన పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు వివరిస్తున్నారని మండిపడ్డారు.

## డీఎస్పీ అరుణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఐజేయూ నాయకులు



విశ్వంభర, భద్రాచలం: ఇటీవల భద్రాచలం సబ్ డివిజన్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అరుణ్ కుమార్‌ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) జిల్లా నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు జాగు వెంకటరత్నం (వార్త), జిల్లా ప్రధాన కార్యదర్శి జునుమాల రమేష్ (సాక్షి)ల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పాత్రికేయులు డీఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ భద్రాచలం వంటి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన ప్రాంతంలో బాధ్యతలు స్వీకరించడం తనకు గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. పోలీసు శాఖ ప్రజలకు మరింత చేరువ కావాలంటే మీడియా సహకారం ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేషనల్ సభ్యులు బి.వి. రమణారెడ్డి (విజయ క్రాంతి), క్రాంతి శ్రీనివాస్ (ఆంధ్రప్రభ), సత్యానంద్ (ప్రజాపక్షం), గిరి ప్రసాద్ (సౌత్ ఇండియా టైమ్స్), రంజిత్ కుమార్ (ప్రజా జ్యోతి), దిలీప్ కుమార్ (సీనియర్ జర్నలిస్ట్), రాజా కిరణ్ (ఆంధ్రప్రభ), శ్రీశ్రీ (వార్త), మదార్ (విశాలాంధ్ర), లక్ష్మీనరసింహారావు (వార్త)తో పాటు పలువురు సీనియర్ మరియు యువ పాత్రికేయులు పాల్గొన్నారు.

## భూముల విలువ పెంపుతో రిజిస్ట్రేషన్ భారం పెరిగింది

**రైతు రక్షణ సమితి హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షుడు అయిలేని మల్లికార్జున్ రెడ్డి**



విశ్వంభర, హుస్నాబాద్: ప్రభుత్వం భూముల మార్కెట్ విలువలను అధికంగా పెంచడం వల్ల రిజిస్ట్రేషన్ ఛార్జీలు భారీగా పెరిగి కొనుగోలుదారులపై అదనపు భారం పడుతోందని తెలంగాణ రైతు రక్షణ సమితి హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షుడు అయిలేని మల్లికార్జున రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ రంగం తీవ్ర మందగమనాన్ని ఎదుర్కొంటోందన్నారు. అనేక మంది రియల్టర్లు అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భూములను విక్రయించాలనుకున్నా కొనుగోలుదారులు ముందుకు రావడం లేదని పేర్కొన్నారు. ఆర్థిక అవసరాల కోసం ప్రైవేట్ అప్పులు తీసుకున్న వారు అధిక వడ్డీల భారంతో ఇబ్బందులు పడుతున్న సమయంలో, ప్రభుత్వం ఆదాయం పెంచుకునే లక్ష్యంతో భూముల విలువలను మరింత పెంచడం సమంజసం కాదన్నారు. ఒక గజం భూమిపై దాదాపు 40 శాతం వరకు అదనపు ఛార్జీలు పెరిగాయని, దీంతో రిజిస్ట్రేషన్ ఖర్చులు గణనీయంగా పెరిగాయని తెలిపారు. భూముల విలువల పెంపు కారణంగా గత రెండు రోజులుగా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో లావాదేవీలు గణనీయంగా తగ్గిపోయాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించి భూముల విలువలను తగ్గించి, రిజిస్ట్రేషన్‌లపై ప్రజలకు అధిక భారం పడకుండా చర్యలు తీసుకోవాలని అయిలేని మల్లికార్జున రెడ్డి డిమాండ్ చేశారు.

## మహిళల భద్రతా, భరోసా సెంటర్ పనితీరుపై అవగాహన



విశ్వంభర, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఆదేశాల ప్రకారం ప్రజా పాలనా- ప్రగతి ప్రణాళిక (90 రోజుల ప్రణాళిక) లో బాగంగా సూర్యాపేట రూరల్ పరిధి కెసారం, కాసరబాద గ్రామాల్లో సూర్యాపేట జిల్లా పోలీస్ భరోసా టీం సిబ్బంది మహిళా భద్రత, లింగ వివక్షత, బాల్య వివాహాలు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. నేటి కాలంలో నేరాల అదుపులో అందరు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వారు పేర్కొన్నారు. లింగ వివక్షత చూపించకుండా పిల్లల పెంపకం వుండాలని, తల్లి తండ్రులు తమ పిల్లల పట్ల బాధ్యతయుతంగా మెలగాలని మరియువారిని కనిపెట్టుకొని వుండాలనిసూచించారు. పోక్సో చట్టాల గురించి వివరించారు. వేదింపులకు గురైన బాలలకు, మహిళలకు బరోసా సెంటర్ అండగా ఉంటుంది, దీని ద్వారా నైతిక ధైర్యం, మానసిక బలం బాధితులకు కలగజేస్తున్నము అన్నారు. బాల్య వివాహంల నిర్మూలన గురించి, సైబర్ నేరాలు, మానవ అక్రమ రావణ మరియు మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన గురించి ఎవరైనా మాదక ద్రవ్యాలు తీసుకున్నట్లు తెలిసిన వెంటనే పోలీసు వారికీ సమాచారమివ్వాలని, సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలి వివరించారు. మనకు తెలియని నెంబర్స్ నుండి మహిళలకు ఇబ్బందులు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా పోలీస్ వారికి సమాచార అందించాలని సూచించారు. భరోసా సెంటర్ మరియు విధులు గురించి, మహిళలకు మరియు పిల్లలకు భరోసా సెంటర్ కల్పిస్తున్న సదుపాయాలు గురించి, ఫోక్స చట్టం గురించి ప్రజలకు వివరించారు. అలాగే 100, 1098, 1930, 181 హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగం, లింగ సమానత్వం, లింగ సున్నితత్వం, పోక్సో చట్టం కింద నేరాలకు విధించే శిక్షల గురించి వివరించారు.ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో భరోసా సెంటర్ సిబ్బంది, స్థానిక సర్పంచ్ లు, రెవెన్యూ, పంచాయితీ రాజ్ అధికారులు, గ్రామ పెద్దలు, పౌరులు పాల్గొన్నారు.




## పరిశుభ్రత కార్యక్రమాలకు శ్రీకారం : మున్సిపల్ చైర్ పర్సన్ ధండి లక్ష్మి

విశ్వంభర, హుస్నాబాద్ : హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 2, 11, 13, 15, 18 వార్డులలో ఆయా వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన వార్డు సభలు నిర్వహించారు. ఈ సభలకు ముఖ్య అతిథిగా పురపాలక సంఘ చైర్‌పర్సన్ దండి లక్ష్మి హాజరయ్యారు. వార్డు సభల అనంతరం పట్టణంలో రహదారుల శుభ్రత, డ్రైనేజీల పరిశుభ్రత, మొక్కల నాటకం, దోమల నివారణ స్ప్రే, బ్లీచింగ్ చల్లింపు వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పట్టణ పరిశుభ్రతలో కూడా భాగస్వాములు కావాలని కోరారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనల ప్రకారం చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. వార్డుల్లో ఉన్న సమస్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.మల్లికార్జున్, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు బూరుగు లత, పూదరి వరప్రసాద్, బొల్లి శ్రీనివాస్, ఆకుల రజిత, వాల సుప్రజ, మున్సిపల్ అధికారులు, జవాన్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్రూట్స్ మార్కెట్ శంకుస్థాపనకు భారీగా తరలి వెళ్లిన నాయకులు



విశ్వంభర, మహేశ్వరం: మహేశ్వరం మండలం గంగారం గ్రామపంచాయతీ నుండి కోహెడ ఫుడ్స్ మార్కెట్ శంకుస్థాపన చేయడానికి వస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు గంగారం గ్రామం నుండి సర్పంచ్ దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గం, పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, ఉపసర్పంచ్ మహేందర్, వార్డ్ మెంబర్స్ ఏంరవి, ఎం దేవా, ఆర్ బిచ్చ నాయక్ శ్రీనివాస్ ఏం లాలు, ఎం కృష్ణ, నరేందర్, విజయ్, ఏం జోవర్, ఏం దేవా నాయక్, సైంధర్, ఏం భాస్కర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి: మహేష్ గౌడ్



విశ్వంభర, హిమాయత్ నగర్ : నీట్ పరీక్షల వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీ, ఎల్పీజీ, పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కాంగ్రెస్ పార్టీ భారీ నిరసన చేపట్టింది. హైదరాబాదు బషీర్‌బాగ్ నుంచి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీలో పలువురు నేతలు పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతూ లక్షలాది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని విమర్శించారు. పరీక్ష రద్దు కేంద్ర వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. ఇంధన ధరల పెంపుతో ప్రజలపై భారాలు పెరిగాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మోతే రోహిత్ ముదిరాజ్, సచిన్ సావంత్, షంబుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు మహాలక్ష్మి రామన్ గౌడ్, విజయ రెడ్డి, దిడ్డి రాంబాబు పాల్గొన్నారు.

## నీటి సమస్య ల పై గ్రామ సభలు



విశ్వంభర, నెల్లికుదురు:వివిధ ప్రత్యేక సమస్యలపై నెల్లికుదురు మండలంలో గ్రామసభలు కొనసాగుతున్నాయి. కాస్య తండాలో సర్పంచి బోడ నర్సింహ నాయక అధ్యక్షతన శనివారం గ్రామసభ జరగగా డీఎల్పీఓ పుల్లారావు, ఎంపీఓ పద్మ, పల్లె దవాఖాన డా.త్రివేణి తోపాటు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాస్య తండా తో పాటు ఆ జిపి పరిధిలోని తండాలలో ఉన్న నీటి ఎద్దడి తీవ్రతను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పలుమార్లు సమస్య సంబంధిత అధికారులకు చెప్పినప్పటికీ పరిష్కరించలేదన్నారు. మిషన్ భగీరథ నీరు సైతం తండాలకు సప్లై కాకపోవడంతో గిరిజన మహిళలు దూరంగా ఉన్న వ్యవసాయ బావుల వద్దకు ఎర్రటి ఎండలో వెళ్లి తెచ్చుకుంటున్నారని,అది కూడా ఫ్లోరైడ్ నీరేనని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నీటి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు నవీన్, పంచాయతీ కార్యదర్శి మహేష్,ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్, వార్డు సభ్యులు,లైన్ డిపార్ట్మెంట్ అధికారులు తండావాసులు పాల్గొన్నారు.

## మాజానికి సేవ చేసే వారిని గుర్తించండి

విశ్వంభర, బాగ్ లింగంపల్లి: జన్మదిన వేడుకలను ఆర్భాటంగా జరుపుకోవడం కన్నా సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి మేలని సంఘ సేవకుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నైషధం సత్యనారాయణ మూర్తి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ వృద్ధులు, సమాజానికి సేవ చేసే సిబ్బందిని గుర్తించి వారికి తోచిన సహాయం చేయాలని సూచించారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని వృద్ధాశ్రమంలో వృద్ధులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. హైదరాబాదు బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో మున్సిపల్, పార్క్ సిబ్బందికి చీరలు అందజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో మానవత్వం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్నేహితులు, వాకర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## విద్యతోనే మానవ వనరుల అభివృద్ధి: ఆకునూరి మురళి



విశ్వంభర, బాగ్ లింగంపల్లి:విద్యతోనే మానవ వనరుల అభివృద్ధి సాధ్యమని తెలంగాణ విద్యా కమిషన్ మాజీ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. ప్రభుత్వ బడులను పెంచి, విద్యా కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని కోరారు. హైదరాబాదు బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం నిర్వహించిన సదస్సులో మాట్లాడుతూ, హైదరాబాదు లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని పేర్కొన్నారు. నాణ్యమైన విద్య లేకుండా అభివృద్ధి సాధ్యం కాదన్నారు. బాలల పరిరక్షణ జాతీయ కమిషన్ మాజీ చైర్మన్ ప్రొ. శాంతా సిన్హా, మాజీ ఎమ్మెల్సీ ఎ. నర్సిరెడ్డి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్. వెంకట్రెడ్డి అధ్యక్షత వహించగా, డాక్టర్ లుబ్నా సర్వత్, మాజార్ హుస్సేన్, సృజన యాదవ్, కన్నెగంటి రవి తదితరులు పాల్గొన్నారు.